

గోపాలకృష్ణను సత్కరిస్తున్న మధుసూదనాచారి, రమణాచారి తదితరులు

తెలంగాణ నాటక రంగాన్ని విశ్వవ్యాప్తం చేయాలి

రవీంద్రభారతి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మూడు దశాబ్దాలుగా నాటక రంగ వృద్ధికి కృషి చేస్తున్న రసరంజని సంస్థ సేలు అభినందనీయమని అసెంబ్లీ మాజీ స్పీకర్ మధుసూదనాచారి కొనియాడారు. అంతర్జాతీయ రంగస్థల దినోత్సవంలో భాగంగా రసరంజని 31వ వార్షికోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న నాటకోత్సవం విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం పాండవోద్యోగమ్ పద్యనాటకాన్ని ప్రదర్శించారు. ఈసందర్భంగా ప్రముఖ నటుడు గుమ్మడి గోపాలకృష్ణను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మధుసూదనాచారి కళాకారులను సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సాంస్కృతిక రంగ వికాసంలో రమణాచారి పాత్ర గొప్పదని పేర్కొన్నారు. నాటకమంటే చిన్నానాటి నుంచి చాలా ఇష్టమని తెలిపారు. చిన్నతనంలో సురభి నాటకాలు చూస్తూ పెరిగామని చెప్పారు. తెలంగాణ నాటకాన్ని విశ్వవ్యాప్తం చేయాల్సిన అవసరముందని అన్నారు. ఈ దశలో రసరంజని చేస్తున్న కృషి గొప్పదని అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ.రమణాచారి, కేంద్ర సమాచార శాఖ మాజీ కమీషనర్ మాడభూషి శ్రీధర్, ఓలేటి పార్వతీశం, కామేశ్వరరావు తదితరులు పాల్గొని కళాకారులను సత్కరించి అభినందించారు. అనంతరం పాండవోద్యోగమ్ పద్య నాటకాన్ని ప్రదర్శించారు. తిరుపతి వేంకట కవులు రచించిన ఈ నాటకానికి గుమ్మడి గోపాలకృష్ణ దర్శకత్వ నిర్వాహణ చేశారు. చక్కటి పద్య పఠనంతో గుమ్మడి గోపాకృష్ణతో పాటు పలువురు కళాకారులు ఆకట్టుకున్నారు.



కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్, పక్కన తలసాని, పద్మారావు తదితరులు

'హైదరాబాద్'ను గెలిచి కేసీఆర్‌కు కానుకగా ఇస్తా

గోషామహల్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని గెలిచి మాజీ సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇస్తానని ఆ పార్టీ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆయన మాట్లాడారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి బీఆర్ఎస్ పార్టీ నుంచి హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇక్కడి నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించి కానుకగా ఇస్తానని అన్నారు. గత పదేళ్లుగా తన తండ్రి గడ్డం గంగాధర్ యాదవ్ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్నానని, పేద విద్యార్థులను గుర్తించి ఇంటర్, డిగ్రీ, పీజీ కోర్సులలో హైందవి కాలేజీలో చేర్పించి వారికి ఉచితంగా విద్యను అందిస్తున్నట్టు తెలిపారు. నగరంలో బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలతో తనకు మంచి సత్సంబంధాలు ఉన్నాయన్న ఆయన, త్వరలో హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో ప్రత్యక్షంగా కలిసి ఎన్నికల ప్రచారానికి ప్రణాళికను రూపొందిస్తానని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్

● మాణిక్‌రావుకు కండువా కప్పి ఆహ్వానించిన సీఎం



సీఎం రేవంత్‌తో మాణిక్‌రావు, చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి

అఫ్జల్‌గంజ్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులమై ఆ పార్టీలో చేరామని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పి.మాణిక్‌రావు అన్నారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో మాణిక్‌రావు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాణిక్‌రావు మాట్లాడుతూ చేవెళ్ల, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో తనకు మంచి పట్టు ఉన్నదని, ముఖ్యంగా దళిత వర్గాలను కాంగ్రెస్ వైపునకు తీసుకొచ్చి రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.

'మాదిగలకు అన్యాయం చేస్తే ఊరుకోం'

పంజాగుట్ట, మార్చి 26(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మాదిగ సామాజిక వర్గమే ప్రధాన కారణమని, తమకు అన్యాయం చేస్తే ఊరుకోమని ఓయూ జేఏసీ, ఇంటలెక్చువల్ ఫోరం ఫర్ ఎస్సీ, ఎస్టీ తెలంగాణ, ప్రజా సంఘాలు హెచ్చరించాయి. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రెండు స్థానాలు కేటాయించాలని ఆయా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయా సంఘాల నాయకులు వి.సంజయ్, చింతా భగవాన్ ప్రసాద్, సీహెచ్.రాజు, ఏ.శ్రీనివాస్, చంద్రశేఖర్, తదితరులు మాట్లాడారు. దళితులలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు గత ప్రభుత్వంలో, ప్రస్తుతం కూడా తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. తమకు సరైన నాయకుడు లేక 30సంవత్సరాలు వెనుకబడి పోయామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేసిన, తమను విస్మరిస్తే ఊరుకోమని, రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామన్నారు. మంత్రి వర్గ విస్తరణలో ఒకరికి మంత్రి పదవి, రెండు ఎమ్మెల్సీలు, నాలుగు కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇవ్వాలని, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల్లో 66శాతం, అభివృద్ధి పథకాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా కల్పించాలన్నారు. సమావేశంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

29 నుంచి బీఎంఎస్ సమావేశాలు



మాట్లాడుతున్న బీఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రవీంద్ర హిమ్టే

పంజాగుట్ట, మార్చి 26(ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నామని భారతీయ మజ్దూర్ సంఘ్(బీఎంఎస్) జాతీయ ప్రధాన కార్యదర్శి రవీంద్ర హిమ్టే అన్నారు. ఈనెల 29 నుంచి 31 వరకు ఘట్కేసర్ మండలం అన్నోజిగూడలోని రాష్ట్రీయ విద్యా కేంద్రంలో సంఘం జాతీయ కార్యవర్గ సమావేశాలు ఉంటాయని ఆయన తెలిపారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి టి.రాంరెడ్డి, ఉపాధ్యక్షుడు జి.రమేష్‌గౌడ్‌తో వివరాలు వెల్లడించారు. దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత, కనీస వేతనం, ఈఎస్ఐ, ఈపీఎఫ్, తదితర వాటితో పాటు సమస్యలపై పోరాడుతున్నామన్నారు. ఈనెల 29నుంచి మూడు రోజుల పాటు అన్నోజిగూడలోని రాష్ట్రీయ విద్యా కేంద్రంలో జరగనున్న జాతీయ కార్యవర్గ సమావేశంలో దేశవ్యాప్తంగా ఉన్న సంఘటిత, అసంఘటిత రంగాలకు చెందిన 44 ఫెడరేషన్లకు చెందిన ప్రతినిధులు, బీఎంఎస్ జాతీయ అధ్యక్షుడు హిరణ్మయ పాండేతో పాటు ప్రతినిధులు పాల్గొంటారన్నారు. జీ - 20 దేశాలకు చెందిన వివిధ ట్రేడ్ యూనియన్‌లతో గత సంవత్సరం ఎల్-20 సమావేశాలు నిర్వహించామని, ఆ సమావేశాల్లో ప్రతిపాదించిన ఎజెండాను సమీక్షించి, వచ్చే జూలైలో బ్రెజిల్ దేశంలో జరిగే ఎల్ - 20 సమావేశాల్లో తమ సంఘం ప్రతిపాదించిన కార్యాచరణను ప్రస్తుత కార్యవర్గ సమావేశంలో చర్చిస్తామన్నారు. ఆశా, అంగన్‌వాడీ, బీడీ, భవన నిర్మాణ రంగ కార్మికులు, డొమెస్టిక్ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారాలను చర్చిస్తామన్నారు.

ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ నేతల సందడి

● ఎంపీగా గెలిచి జూన్ 5న ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా: దానం



లేక్‌వ్యూ బంజారా ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి షబ్బీర్‌అలీ, ఎమ్మెల్యే దానం నాగేందర్

బంజారాహిల్స్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ లేక్‌వ్యూ బంజారా ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి షబ్బీర్ అలీ పాల్గొన్నారు. రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులు నగరంలో మతసామరస్యాన్ని పెంచుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 3 నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిల్డర్ల నుంచి రూ. 2500కోట్లు వసూలు చేశారని, బీఆర్ఎస్ వారు పదేళ్లుగా వచ్చిన డబ్బు లెక్క చెప్పాలన్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ.. ఎంపీగా గెలిచిన తర్వాత జూన్ 5వ తేదీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్నారు. రెండు మూడు నెలల్లో దానం నాగేందర్ రాజీనామా చేయకుంటే సుప్రీం కోర్టుకు వెళ్తానని కేటీఆర్ అన్న మాటలకు సమాధానంగా ఆయన ఈ ప్రకటన చేశారు. విందులో పాల్గొన్న నేతలు, కార్యకర్తలు ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు.

నైపుణ్యాభివృద్ధితో విజయం



శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న నిమ్స్‌మే డైరెక్టర్ జనరల్ గ్లోరీ స్వరూప

యుసుఫ్‌గూడ, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): నిరంతరంగా నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకుంటేనే నేటి పోటీ ప్రపంచంలో రాణిస్తూ మనుగడ సాధించేందుకు వీలుంటదని నిమ్స్‌మే డైరెక్టర్ జనరల్ గ్లోరీ స్వరూప అన్నారు. యూసుఫ్‌గూడలోని నిమ్స్‌మేలో మంగళవారం నిర్వహించిన స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రోజురోజుకూ పెరుగుతున్న పోటీ, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలపై నిరంతరంగా అప్రమత్తంగా ఉంటూ వాటిని అవగాహన చేసుకుని ఉపయోగించుకోవాలని, అప్పుడే నేటి కాలానికి అనుగుణంగా మనం మనుగడ సాధించడం సాధ్యమవుతుందన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. అసోషియేట్ ఫ్యాకల్టీ సభ్యురాలు వి.స్వప్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల మొక్క అవలోకనాన్ని వివరించారు. శిక్షణలో పాల్గొన్న వారు తమ సృజనాత్మకతను ప్రదర్శించి రూపొందించిన కొత్త డిజైన్లను ప్రదర్శించారు. అనంతరం ర్యాంప్ వాక్ చేశారు.

రుమాటిక్ వ్యాధులపై అవగాహన



కార్యక్రమంలో పిల్లలతో వైద్యులు

హైదరాబాద్ సిటీ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): పిల్లల్లో రుమాటిక్ వ్యాధులను మెరుగైన చికిత్సతో తగ్గించవచ్చని పీడియాట్రిక్ రుమటాలజిస్ట్, ఇమ్యునాలజిస్ట్ డాక్టర్ అంజని గుమ్మడి తెలిపారు. బంజారాహిల్స్‌లోని అంకుర ఆస్పత్రిలో రుమాటిక్ వ్యాధులపై అవగాహన కల్పించారు. సత్వర రోగ నిర్ధారణవల్ల పిల్లలు సాధారణ జీవితాన్ని గడపడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇలాంటి పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు పెయింటింగ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు కె.కె.దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పొంగుతున్న డ్రైనేజీ.. రహదారిపై మురుగు



వెంగళరావునగర్ ఏ-బ్లాక్ పార్కు వద్ద పొంగుతున్న డ్రైనేజీ

వెంగళరావునగర్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): వెంగళరావు నగర్ ఏ-బ్లాక్ పార్కు వద్ద నిత్యం డ్రైనేజీ మ్యాన్ హోల్ పొంగి మురుగునీరు రహదారిపై పారుతున్నా.. అక్కడే ఉన్న ఖాళీ ప్రదేశంలో వ్యర్థాలు వేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పార్కు వద్ద డ్రైనేజీ మ్యాన్ హోల్ పొంగి మురుగునీరు కాలనీలోని పలు వీధుల్లో రహదారిపై పారుతున్నది. తీవ్ర దుర్వాసన వెదజల్లుతుండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీటిలో నుంచే వాహనాలు దూసుకెళ్తుండడంతో పాదాచారులపై నీరు చల్లి ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. అక్కడే ఇళ్లలోని వ్యర్థాలు పడేస్తుండడంతో డంపింగ్ యార్డుగా మారుతోందని, వీధి కుక్కలు ఆహారం కోసం వెతికే క్రమంలో కరుస్తున్నాయని స్థానికులు అంటున్నారు.అధికారులు స్పందించి అక్కడ వ్యర్థాలు పడేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరున్నారు.

ఎంపీగా ఆశీర్వదిస్తే దేశం కోసం పనిచేస్తా

● కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, మార్చి 26(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఆయా కాలనీల్లో మంగళవారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. అంబర్‌పేట్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలోని బస్తీల్లో పర్యటించి కాలనీవాసులతో ఆయన సమావేశమయ్యారు. ఎంపీగా తనను ఆశీర్వదిస్తే సమాజం, దేశం కోసం పనిచేస్తానని కిషన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎంపీగా సికింద్రాబాద్ ప్రజలకు ఎలాంటిమాట రానివ్వనని స్పష్టం చేశారు. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు.

ఏపార్టీకీ కొమ్ముకాయొద్దు



మధురానగర్‌లో ఆకస్మిక తనిఖీ చేస్తున్న నగర కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

యుసుఫ్‌గూడ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలీసులు ఏపార్టీకి కొమ్ముకాయకుండా నిబద్ధతగా విధులు నిర్వహించాలని, లేదంటే వెంటనే సస్పెండ్ చేస్తామని నగర కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం రాత్రి ఆయన మధురానగర్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిసెప్షన్ నుంచి ఎస్ఐల పనితీరును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. రాజకీయ నేతలు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ పోలీసులు ప్రజల తరుపున న్యాయంగా నిలబడాలన్నారు. ఏ పార్టీకి అనుకూలంగాను, వ్యతిరేఖంగాను పని చేయొద్దని సూచించారు. మీ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తే ప్రజల అభినందనలు దక్కుతాయన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు బాల్‌రాజ్, ఇక్బాల్ హుస్సే న్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు బైక్‌లు ఇవ్వొద్దు



వాహనదారుడి పత్రాలు పరిశీలిస్తున్న డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ భూపాల్‌గౌడ్

బోరబండ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మైనర్లకు బైక్‌లు ఇచ్చి బయటకు పంపించొద్దని బోరబండ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ భూపాల్‌గౌడ్ సూచించారు. మంగళవారం సైట్-3లో ద్విచక్ర వాహనాలను సిబ్బందితో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మైనర్లు బైక్‌లతో రోడ్లపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వెళ్తున్నారని, దీంతో ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. వాహనాలకు పత్రాలు అన్నీ ఉండేలా వాహన యజమాని చూసుకోవాలన్నారు. ఈ తనిఖీలో సరైన పత్రాలు లేని బైక్‌లకు చలాన్ విధించినట్టు తెలిపారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

యుసుఫ్‌గూడ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని మధురానగర్ పోలీసులు అరెస్టు చేశారు. రహ్మత్‌నగర్ ప్రాంతంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందడంతో నిఘా పెట్టారు. కార్మికనగర్ ప్రాంతంలో ఎం.రవి మద్యం విక్రయిస్తున్నట్టు గుర్తించి, అతడిని అదుపులోకి తీసుకొని 27 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

బస్సు డ్రైవర్లపై కేసు

యుసుఫ్‌గూడ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): అనుమతిలేని సమయంలో బస్సులను తీసుకొచ్చిన డ్రైవర్లపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. షేక్ ఇబ్రహీం, షేక్ ఇస్మాయిల్ అనే వ్యక్తులు అనుమతి లేకుండా ప్రైవేట్ ట్రావెల్ బస్సులను నగరంలోకి తీసుకొచ్చారు. దీంతో అమీర్‌పేట మెట్రో వద్ద మధురానగర్ పోలీసులు నిలిపివేసి వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

కాపర్ కేబుల్ చోరీ

యుసుఫ్‌గూడ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఎయిర్‌టెల్ సైట్‌లో ఉన్న కాపర్ కేబుల్‌ను చోరీ చేశారు. బేగంపేటకు చెందిన జె.శ్రీనాథ్ ఓ ప్రైవేట్ సంస్థలో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. జనవరి 10న అమీర్‌పేట చౌరస్తా సమీపంలో ఉన్న ఎయిర్‌టెల్ సైట్‌లో అలారం మోగింది. వెంటనే శ్రీనాథ్ తన సహచర ఉద్యోగితో కలిసి వెళ్లి చూసే సరికి అక్కడ ఉండాల్సిన 10మీటర్ల కాపర్ కేబుల్ కనిపించలేదు. సీసీ ఫుటేజ్‌లను పరిశీలించగా ఓ అగతంకుడు దొంగిలించినట్టు తెలిసింది. అతడి కోసం ఎంత గాలించినా ఫలితంలేదు. దీంతో మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

స్నాచింగ్ కేసులో.. ముగ్గురి అరెస్ట్

పంజాగుట్ట, మార్చి 26(ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనంపై స్నేహితులతో కలిసి వెళ్తున్న యువతి చేతిలో నుంచి బ్యాగు లాక్కెళ్లిన్న ఘటనలో మంగళవారం పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. ఏపీలోని అద్దంకి ప్రాంతానికి చెందిన హిమజ మాదాపూర్ దుర్గం చెరువు సమీపంలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటుంది. ఈ నెల 24న రాత్రి స్నేహితులతో కలిసి అమీర్‌పేట్‌కు వచ్చింది. భోజనం చేసిన అనంతరం స్నేహితుడు జానీ భాషాతో కలిసి ద్విచక్ర వాహనంపై హాస్టల్ కు బయలుదేరింది. మార్గం మధ్యలో వీరి ద్విచక్రవాహనాన్ని వేరే వాహనంపై వచ్చిన ముగ్గురు అగంతకులు అడ్డుకున్నారు.పెనుగులాటలో ఆమె కింద పడగా ఆమె చేతులో ఉన్న బ్యాగును లాక్కొని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు. స్నాచింగ్‌కు పాల్పడ్డ ముగ్గురిని నగర టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. వారి నుంచి ద్విచక్ర వాహనం, సొత్తు స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది.



కౌన్సెలింగ్ ఇస్తున్న ఫిలింనగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు

14 మంది బైండోవర్

బంజారాహిల్స్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలోపెట్టుకొని ఎక్సైజ్ శాఖ నిబంధనలు ఉల్లఘించి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 14 మందిని ఫిలింనగర్ పోలీసులు మంగళవారం బైండోవర్ చేశారు. అంతము ముందు వీరికి ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీనివాసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. బెల్టుషాపులు నిర్వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో బస్తీలో మద్యం విక్రయిస్తే ఈ సారి నేరుగా జైలుకు వెళ్తారని చెప్పారు.

హుండీ ఆదాయం రూ.3,71 లక్షలు

బంజారాహిల్స్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): శ్రీనగర్‌కాలనీ వేంకటేశ్వర స్వామి దేవాలయం హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న అన్ని ఆలయాల హుండీల్లో 53రోజుల్లో రూ. 3,71,455లక్షలు ఆదాయం వచ్చినట్టు ఈవో లావణ్య తెలిపారు. ఉగాది, హనుమాన్ జయంతి, శ్రీరామనవమిని పురస్కరించుకొని భక్తులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

ఆకట్టుకున్న సినీ సంగీత విభావరి

చిక్కడపల్లి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్ మ్యూజికల్స్ ఆధ్వర్యంలో డి.సైదారెడ్డి పర్యవేక్షణలో త్యాగరాయగానసభలో మంగళవారం నిర్వహించిన సినీ సంగీత విభావరి శ్రోతలను ఆకట్టుకుంది. గాయనీగాయకులు తెలుగు, హిందీ గీతాలను మధురంగా ఆలపించారు. కళాభిమానులు రమణారెడ్డి, దాసురెడ్డి గాయనీ గాయకులను సన్మానించారు. ఆడమ్స్ రవీంద్ర, దేవేందర్‌గౌడ్, శైలజ, అర్జున్, బాజీ, రుద్రారెడ్డి, మాలతి, కావ్యారెడ్డి, రాధారెడ్డి పాల్గొన్నారు.

ఐపీఎల్ క్రికెట్ టికెట్లు బ్లాక్‌లో విక్రయం

● ముగ్గురి అరెస్ట్

చిక్కడపల్లి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): ఉప్పల్‌లో బుధవారం జరిగే ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లు బ్లాక్‌లో అమ్ముతున్నముగ్గురిని చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో బుధవారం జరిగే మ్యాచ్ టికెట్లు బ్లాక్‌లో విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే అక్కడికి చేరుకొని టికెట్లు విక్రయిస్తున్న ఘట్‌కేసర్‌కు చెందిన విజయ్, ప్రణయ్, సాత్విక్‌ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి

పేట్‌బషీరాబాద్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కృష్ణా జిల్లాకు చెందిన నాగబసవయ్య కుమారుడు పినాటి వెంక ట శివాజీ(38) బతుకు దెరువు కోసం కుటుంబసభ్యులతో 7 ఏళ్ల క్రింతం వలస వచ్చి కుత్బుల్లాపూర్ ఎంఎన్‌రెడ్డినగర్ ఫేజ్-2లో నివాసం ఉంటూ, ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. మృతుడికి ఇద్దరు కుమారులున్నారు. కరోనా సమయంలో సరిగా పని లేక అప్పుల పాలు కావడంతో మనస్తాపం చెందిన వెంకటశివాజీ సోమవారం రాత్రి ఇంట్లో కుమారులు నిద్రిస్తుండగా ఉరివేసుకున్నాడు. ఆ సమయంలో ఆరుబయట కూర్చున్న శివాజీ భార్య లోపలికి వెళ్లి చూడగా ఆయన ఉరి వేసుకుని కనిపించాడు. భార్య చుట్టుప్రక్కల వారు వచ్చి కిందికి దించి చూచేసరికి అప్పటికే అతడు మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబీకులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, కేసు నమోదు చేసి మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

గృహిణి ఆత్మహత్య

జీడిమెట్ల, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ గృహిణి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భర్త, అత్త వేధింపులతోనే తన కుమార్తె ఆత్మహత్యకు పాల్పడిందని మృతిరాలి తల్లిదండ్రులు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యా దు చేశారు. వనపర్తి జిల్లా, గోపాల్‌పేట్ మండలం, జయన్నతిరుమపురానికి చెందిన కావలికిష్టయ్య కుమార్తె ఉమామహేశ్వరి (22), ఆయన మేనల్లుడు నాగరాజుకు ఇచ్చి వివా హం చేశారు. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. నాగరాజు కుటుంబసమేతంగా అపురూపకాలనీలో ఉంటూ జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఓప్రైవేట్ పరిశ్రమలో ఉద్యోగం చేస్తున్నాడు. కుటుంబలో గొడవల కారణంగా సోమవారం రాత్రి ఉమామహేశ్వరి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. జీడిమెట్ల పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి భర్తను అదుపులోకి తీసుకున్నారు.

ఇంట్లో చోరీ

రాజేంద్రనగర్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు బంగారం, వెండి నగలను అపహరించుకు పోయారు. కిస్మత్‌పూర్ శివసాయి కాలనీలో ఉంటున్న లోకేశ్ ఇంటికి తాళం వేసి ఆదివారం బంధువుల వద్దకు వెళ్లాడు. మంగళవారం ఉదయం ఇంటికి రాగా, తాళాలు పగులగొట్టి కనిపించాయి. లోపలికి వెళ్లి చూడగా బీరువాలో ఉన్న 20 తులాల బంగారు ఆభరణాలు, 50 తులాల వెండి ఆభరణాలు కనిపించలేదు. మంగళవారం లోకేశ్ రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఏజెంట్లు లేకనే వెనుకబాటు

హైదరాబాద్ సిటీ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో దాదాపు రెండు వేల పోలింగ్ బూత్‌లున్నాయి. ఇందులో దాదాపు 300 నుంచి 500 పోలింగ్ బూత్‌లు బస్తీలు, గల్లీల్లో ఉన్నాయి. అలాంటి చోట్ల బీజేపీ ఇప్పటివరకు ఏజెంట్లను నియమించుకోలేక పోయింది. ఈసారి ఎలాగైనా ఏజెంట్లను నియమించుకోవాలని బీజేపీ కసరత్తు చేస్తోంది. సమర్థులైన కార్యకర్తలను గుర్తించి, వారికి తగిన భరోసా ఇచ్చి ఏజెంట్లుగా పంపాలని ప్రణాళికలో ఉన్నది. గట్టి బందోబస్తు, ఏజెంట్ల నియామకం ద్వారా హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో బోగస్ ఓట్లను నిలవరించవచ్చునని బీజేపీ భావిస్తోంది. అంతేకాకుండా, గతంలో తొలగించిన దాదాపు లక్షన్నర మంది ఓట్లను తిరిగి ఓటరు జాబితాలో చేర్చినట్లు బీజేపీ నాయకులు చెబుతున్నారు. ఆ ఓట్లు తమకు లాభిస్తాయని భావిస్తున్నారు. ఇంకా దాదాపు నాలుగున్నర లక్షల బోగస్ ఓట్లు ఉన్నాయని పేర్కొంటున్నారు. ఒక్కొక్క ఇంట్లో వందల సంఖ్యలో ఓటర్ల పేర్లు ఉన్నాయని, ఖాళీ స్థలాల చిరునామాలో కూడా ఓటర్ల పేర్లు నమోదు అయినట్లు ఆరోపిస్తున్నారు. ఇలాంటి ఓట్లను అడ్డుకుంటే బీజేపీ లాభిస్తుందని అంచనా వేస్తున్నారు. దీంతో ఈ దిశగా పార్టీ శ్రేణులు దృష్టి సారించినట్లు చెబుతున్నారు. అలాగే పేద మైనారిటీ వర్గాలను ఆకట్టుకునేందుకు ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి మాధవీలత కొంత కాలంగా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు నాయకులు చెబుతున్నారు. పోలింగ్ నాడు బూత్ ఏజెంట్లను పెట్టకపోవడంతో ఓటింగ్ ఇష్టానుసారంగా జరిగే అవకాశం ఉంటుందని, అందువల్ల ఏజెంట్లపై దృష్టి సారించాలన్న నిర్ణయానికి వచ్చారు.

పూర్వ వైభవం కోసం..

పాతబస్తీలో పాగా వేసేందుకు ప్రయత్నిస్తూ వచ్చిన బీజేపీ ఇప్పుడు మజ్లి‌స్‌కు దాదాపు సమఉజ్జీగా ఉందని చెప్పాలి. అసెంబ్లీ, పార్లమెంట్, కార్పొరేషన్ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలే బలంగా పోటీ పడుతున్నాయి. మజ్లిస్ కంచుకోటను బీటలు కొట్టి మళ్లీ పూర్వవైభవం పొందాలనే ప్రణాళికలో ఈసారి విరించి ఆస్పత్రుల చైర్‌పర్సన్ మాధవీలతకు హైదరాబాద్ ఎంపీ టికెట్ ఇచ్చారు. ఆమె కొంతకాలంగా ధార్మిక, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల ద్వారా స్థానికంగా పేరొందారు. టికెట్ ప్రకటించక ముందు నుంచే పాతబస్తీలో హైందవ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రజల ఆలోచనల్లో మార్పు, చైతన్యం తీసుకురావడం ద్వారా వారి మద్దతును కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.

1980 నుంచి పోరాటం..

1962లో జరిగిన ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి జనసంఘ్ పోటీ చేసింది. 1980లో జనసంఘ్ జనతాపార్టీలో విలీనం కావడంతో ఆలె నరేంద్ర ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 1,35,304 ఓట్లు సాధించారు. 1991, 1998, 1999 ఎన్నికల్లో పోటీ చేసిన బద్దం బాల్‌రెడ్డి కూడా ఓడిపోయారు. కానీ, మజ్లిస్‌కు గట్టి పోటీ ఇచ్చిన నాయకుడిగా గుర్తింపు పొందారు. 1991లో ఆయన 42.2 శాతం ఓట్లు సాధించడం విశేషం. 2004 ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి సుభాష్‌చందర్‌జీ పోటీ చేసి 2 లక్షలా 78 వేల ఓట్లు సాధించారు. 2009లో సతీష్ అగర్వాల్ పోటీ చేసినా, కనీస ఓట్లు సాధించలేకపోయారు. అప్పటి నుంచి హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాభవం తగ్గుతూ వచ్చింది. 2014లో స్థానికంగా పట్టు ఉన్న భగవంతరావును బరిలోకి దింపడంతో ఆయన గట్టి పోటీ ఇచ్చి దాదాపు 3,11,414 ఓట్లు సాధించారు. ఓడిపోయినా పాతబస్తీలో బీజేపీకి ఆదరణ ఉందని నిరూపించారు. 2019లో జరిగిన ఎన్నికల్లో భగవంతరావు మళ్లీ పోటీ చేసి ఓడిపోయారు. ఈ లోక్‌సభ స్థానం నుంచి నాలుగు సార్లు కాంగ్రెస్, ఒకసారి తెలంగాణ ప్రజా సమితి విజయం సాధించింది. వరుసగా 12 సార్లు మజ్లిస్ పార్టీయే గెలిచింది. ఆలే నరేంద్ర, బద్దం బాల్‌రెడ్డి వంటి నేతలు మజ్లిస్‌కు గట్టి పోటీ ఇచ్చినా మజ్లిస్‌ను నిలువరించి ఎంపీగా గెలవలేకపోయారు.

ఏజెంట్లు లేకనే వెనుకబాటు

హైదరాబాద్ సిటీ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో దాదాపు రెండు వేల పోలింగ్ బూత్‌లున్నాయి. ఇందులో దాదాపు 300 నుంచి 500 పోలింగ్ బూత్‌లు బస్తీలు, గల్లీల్లో ఉన్నాయి. అలాంటిచోట్ల బీజేపీ ఇప్పటివరకు ఏజెంట్లను నియమించుకోలేకపోయింది. ఈసారి ఎలాగైనా ఏజెంట్లను నియమించుకోవాలని బీజేపీ కసరత్తు చేస్తోంది. సమర్థులైన కార్యకర్తలను గుర్తించి, వారికి తగిన భరోసా ఇచ్చి ఏజెంట్లుగా పంపాలని ప్రణాళికలో ఉన్నది. గట్టి బందోబస్తు, ఏజెంట్ల నియామకం ద్వారా హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో బోగస్ ఓట్లను నిలవరించవచ్చునని బీజేపీ భావిస్తోంది. అంతేకాకుండా, గతంలో తొలగించిన దాదాపు లక్షన్నర మంది ఓట్లను తిరిగి ఓటరు జాబితాలో చేర్చినట్లు బీజేపీ నాయకులు చెబుతున్నారు. ఆ ఓట్లు తమకు లాభిస్తాయని భావిస్తున్నారు. ఇంకా దాదాపు నాలుగున్నర లక్షల బోగస్ ఓట్లు ఉన్నాయని పేర్కొంటున్నారు. ఒక్కొక్క ఇంట్లో వందల సంఖ్యలో ఓటర్ల పేర్లు ఉన్నాయని, ఖాళీ స్థలాల చిరునామాలో కూడా ఓటర్ల పేర్లు నమోదు అయినట్లు ఆరోపిస్తున్నారు. ఇలాంటి ఓట్లను అడ్డుకుంటే బీజేపీ లాభిస్తుందని అంచనా వేస్తున్నారు. దీంతో ఈ దిశగా పార్టీ శ్రేణులు దృష్టి సారించినట్లు చెబుతున్నారు. అలాగే పేద మైనారిటీ వర్గాలను ఆకట్టుకునేందుకు ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి మాధవీలత కొంత కాలంగా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు నాయకులు చెబుతున్నారు. పోలింగ్ నాడు బూత్ ఏజెంట్లను పెట్టకపోవడంతో ఓటింగ్ ఇష్టానుసారంగా జరిగే అవకాశం ఉంటుందని, అందువల్ల ఏజెంట్లపై దృష్టి సారించాలన్న నిర్ణయానికి వచ్చారు.

1980 నుంచి పోరాటం..

1962లో జరిగిన ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి జనసంఘ్ పోటీ చేసింది. 1980లో జనసంఘ్ జనతాపార్టీలో విలీనం కావడంతో ఆలె నరేంద్ర ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 1,35,304 ఓట్లు సాధించారు. 1991, 1998, 1999 ఎన్నికల్లో పోటీ చేసిన బద్దం బాల్‌రెడ్డి కూడా ఓడిపోయారు. కానీ, మజ్లిస్‌కు గట్టి పోటీ ఇచ్చిన నాయకుడిగా గుర్తింపు పొందారు. 1991లో ఆయన 42.2 శాతం ఓట్లు సాధించడం విశేషం. 2004 ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి సుభాష్‌చందర్‌జీ పోటీ చేసి 2 లక్షలా 78 వేల ఓట్లు సాధించారు. 2009లో సతీష్ అగర్వాల్ పోటీ చేసినా, కనీస ఓట్లు సాధించలేకపోయారు. అప్పటి నుంచి హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాభవం తగ్గుతూ వచ్చింది. 2014లో స్థానికంగా పట్టు ఉన్న భగవంతరావును బరిలోకి దింపడంతో ఆయన గట్టి పోటీ ఇచ్చి దాదాపు 3,11,414 ఓట్లు సాధించారు. ఓడిపోయినా పాతబస్తీలో బీజేపీకి ఆదరణ ఉందని నిరూపించారు. 2019లో జరిగిన ఎన్నికల్లో భగవంతరావు మళ్లీ పోటీ చేసి ఓడిపోయారు. ఈ లోక్‌సభ స్థానం నుంచి నాలుగు సార్లు కాంగ్రెస్, ఒకసారి తెలంగాణ ప్రజా సమితి విజయం సాధించింది. వరుసగా 12 సార్లు మజ్లిస్ పార్టీయే గెలిచింది. ఆలె నరేంద్ర, బద్దం బాల్‌రెడ్డి వంటి నేతలు మజ్లిస్‌కు గట్టి పోటీ ఇచ్చినా మజ్లిస్‌ను నిలువరించి ఎంపీగా గెలవలేకపోయారు.

పూర్వ వైభవం కోసం..

పాతబస్తీలో పాగావేసేందుకు ప్రయత్నిస్తూ వచ్చిన బీజేపీ ఇప్పుడు మజ్లిస్‌కు దాదాపు సమఉజ్జీగా ఉందని చెప్పాలి. అసెంబ్లీ, పార్లమెంట్, కార్పొరేషన్ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలే బలంగా పోటీపడుతున్నాయి. మజ్లిస్ కంచుకోటను బీటలు కొట్టి మళ్లీ పూర్వవైభవం పొందాలనే ప్రణాళికలో ఈసారి విరించి ఆస్పత్రుల చైర్‌పర్సన్ మాధవీలతకు హైదరాబాద్ ఎంపీ టికెట్ ఇచ్చారు. ఆమె కొంతకాలంగా ధార్మిక, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల ద్వారా స్థానికంగా పేరొందారు. పాతబస్తీలో హైందవ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రజల ఆలోచనల్లో మార్పు, చైతన్యం తీసుకురావడం ద్వారా వారిమద్దతును కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.

అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

యుసుఫ్‌గూడ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని మధురానగర్ పోలీసులు అరెస్టు చేశారు. రహ్మత్‌నగర్ ప్రాంతంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో నిఘా పెట్టారు. కార్మికనగర్ ప్రాంతంలో ఎం.రవి మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించి, అతడిని అదుపులోకి తీసుకొని 27 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

బస్సు డ్రైవర్లపై కేసు

యుసుఫ్‌గూడ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): అనుమతిలేని సమయంలో బస్సులను తీసుకొచ్చిన డ్రైవర్లపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. షేక్ ఇబ్రహీం, షేక్ ఇస్మాయిల్ అనే వ్యక్తులు అనుమతి లేకుండా ప్రైవేట్ ట్రావె ల్ బస్సులను నగరంలోకి తీసుకొచ్చారు. దీంతో అమీర్‌పేట మెట్రో వద్ద మధురానగర్ పోలీసులు నిలిపివేసి వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

కాపర్ కేబుల్ చోరీ

యుసుఫ్‌గూడ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఎయిర్‌టెల్ సైట్‌లో ఉన్న కాపర్ కేబుల్‌ను చోరీ చేశారు. బేగంపేటకు చెందిన జె.శ్రీనాథ్ ఓ ప్రైవేట్ సంస్థలో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. జనవరి 10న అమీర్‌పేట చౌరస్తా సమీపంలో ఉన్న ఎయిర్‌టెల్ సైట్‌లో అలారం మోగింది. వెంటనే శ్రీనాథ్ తన సహచర ఉద్యోగితో కలిసి వెళ్లి చూసే సరికి అక్కడ ఉండాల్సిన 10మీటర్ల కాపర్ కేబుల్ కనిపించలేదు. సీసీ ఫుటేజ్‌లను పరిశీలించగా ఓ అగతంకుడు దొంగిలించినట్లు తెలిసింది. అతడి కోసం ఎంత గాలించినా ఫలితంలేదు. దీంతో మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

చోరీ కేసులో.. ముగ్గురి అరెస్ట్

పంజాగుట్ట, మార్చి 26(ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనంపై స్నేహితులతో కలిసి వెళ్తున్న యువతి చేతిలో నుంచి బ్యాగు లాక్కెళ్లిన్న ఘటనలో మంగళవారం పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. ఏపీలోని అద్దంకి ప్రాంతానికి చెందిన హిమజ మాదాపూర్ దుర్గం చెరువు సమీపంలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటుంది. ఈ నెల 24న రాత్రి స్నేహితులతో కలిసి అమీర్‌పేట్‌కు వచ్చింది. భోజనం చేసిన అనంతరం స్నేహితుడు జానీ భాషాతో కలిసి ద్విచక్ర వాహనంపై హాస్టల్‌కు బయలుదేరింది. మార్గం మధ్యలో వీరి ద్విచక్రవాహనాన్ని వేరే వాహనంపై వచ్చిన ముగ్గురు అగంతకులు అడ్డుకున్నారు. పెనుగులాటలో ఆమె కింద పడగా ఆమె చేతులో ఉన్న బ్యాగును లాక్కొని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు. స్నాచింగ్‌కు పాల్పడ్డ ముగ్గురిని నగర టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. వారి నుంచి ద్విచక్ర వాహనం, సొత్తు స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది.

రైల్వే స్థలంలో అక్రమ పార్కింగ్

జామై ఉస్మానియా రైల్వేస్టేషన్ ముందు ఉన్న పార్కింగ్ స్థలం ఆక్రమణలకు గురవుతోంది. ప్రైవేట్ వాహనదారులు, ట్రాక్టర్ల యజమానులు ఇష్టారాజ్యంగా పార్కింగ్ స్థలాన్ని వాడుకుంటున్నారు. పార్కింగ్ స్థలాన్ని కాపాడాల్సిన రైల్వే అధికారులు, పోలీసులు చోద్యం చూస్తున్నారు. దీంతో ప్రైవేట్ వాహనదారులు వాహనాల భద్రత కోసం పార్కింగ్ ఇనుపరాడ్‌లతో గేట్‌లా ఏర్పాటు చేసుకున్నారు. ఇనుపరాడ్‌ల గేట్‌లకు ఇనుపగొలుసులను ఏర్పాటుచేసుకుని తాళాలు వేసుకుంటున్నారు. దీంతో ఆ రోడ్డుపై రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- 'జామై ఉస్మానియా'లో ట్రాక్టర్ల కోసం ఇనుపగేట్ల ఏర్పాటు
- పట్టించుకోని అధికారులు, పోలీసులు

బౌద్ధనగర్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): బౌద్ధనగర్ డివిజన్‌లోని జామై ఉస్మానియా రైల్వేస్టేషన్‌తో పాటు పరిసర ప్రాంతాలు వాహనాల అక్రమ పార్కింగ్‌కు అడ్డాగా మారింది. నిత్యం వందలాది వాహనాలను ఇక్కడ అక్రమంగా పార్కింగ్ చేయటంతో ప్రమాదాలతోపాటు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. చాలామంది డ్రైవర్లు ఇక్కడ వాహనాలను ఇష్టారాజ్యంగా నెలలు తరబడి పార్కింగ్ చేస్తున్నా.. పట్టించుకున్నావారే లేరు. రైల్వే స్టేషన్ ముందు వాహనాలను అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తున్న అటు రైల్వే అధికారులు, ఇటు ట్రాఫిక్ పోలీసులు వాహనాల అక్రమ పార్కింగ్‌పై ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పుడు పార్కింగ్ స్థలాన్ని కబ్జాచేసి ఇనుపగేట్‌లు ఏర్పాటుచేయటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేవలం ట్రాఫిక్ పోలీసులు చలానాలతో సరిపెడుతున్నారని ఆరోపణలు విన్పిస్తున్నాయి.

జామై ఉస్మానియా రైల్వేస్టేషన్ నుంచి నిత్యం వందలాదిమంది ఉద్యోగులు, కాలేజీ స్టూడెంట్స్ వ్యాపారులు ఎంఎంటీఎస్ ద్వారా నగరంలో వివిధ ప్రాంతాలకు వెళ్లతుంటారు. వాహనాలు అడ్డుగా ఉండటంతో రైల్వే స్టేషన్ లోపలికి వెళ్లతుండటానికి ప్రయాణికులు ఇబ్బందులు పడుతుంటారు. స్టేషన్‌కు బయట ఆర్టీసీ బస్టాండ్ ఉంది. దీంతో వాహనాల పార్కింగ్‌తో బస్సులను రోడ్డుపైన ఆపాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.



జామై రైల్వేస్టేషన్‌ను అనుకుని ఏర్పాటు చేసిన ఇనుపగేట్లు

అధికసంఖ్యలో ట్రాక్టర్లే..

జామై ఉస్మానియా రైల్వేస్టేషన్ వద్ద అధికసంఖ్యలో ట్రాక్టర్లతోపాటు ఇతర వాహనాలను అక్రమంగా పార్కింగ్ చేస్తున్నారు. ట్రాక్టర్లు రోడ్డుకు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. వీటితో బిల్డింగ్ మెటీరియల్‌కు సంబంధించిన మిషిన్లను ఇక్కడ పార్కింగ్ చేస్తున్నారు. జామై ఉస్మానియా రైలే స్టేషన్ నుంచి వారాసిగూడ మార్గంలో సుమారు అరకిలోమీటర్ వరకు రోడ్డుకిరువైపులా ఈ వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అక్రమ పార్కింగ్ వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

తొలగించాలి



జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ పార్కింగ్ స్థలంలో ఏర్పాటుచేసిన ఇనుపరాడ్‌లను తొలగించి పార్కింగ్ స్థలాన్ని కాపాడాలి. నగరంలోని ఎక్కడెక్కడో ఉన్న వాహనాలను ఇక్కడ పార్కింగ్ చేస్తున్నారు. గతంలో ఆగంతకులు ఇక్కడ పార్కింగ్ చేసిన వాహనాలకు నిప్పు పెట్టిన సందర్భాలున్నాయి. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు? అక్రమంగా పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించాలి.

– నగేష్‌గౌడ్, వారాసిగూడ

రైల్వే అధికారులు స్పందించాలి



జామై ఉస్మానియా రైల్వేస్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన అక్రమ వాహనాల పార్కింగ్ స్థలంపై రైల్వే అధికారులు స్పందించాలి. ట్రాఫిక్‌పోలీసులు, రైల్వే అధికారులు పట్టించుకోకపోవటం వల్లనే వాహన యజమానులు ఇష్టారాజ్యంగా వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. రైల్వేస్టేషన్‌కు వచ్చేవారికి కనీసం బైక్ పార్కింగ్ చేసుకోవటానికి కూడా స్థలం లేకపోవటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

– లావణ్య, స్థానికురాలు

తెలంగాణ నాటకరంగాన్ని విశ్వవాప్తం చేయాలి

రవీంద్రభారతి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మూడు దశాబ్దాలుగా నాటక రంగ వృద్ధికి కృషి చేస్తున్న రసరంజని సంస్థ సేలు అభినందనీయమని అసెంబ్లీ మాజీ స్పీకర్ మధుసూదనాచారి కొనియాడారు. అంతర్జాతీయ రంగస్థల దినోత్సవంలో భాగంగా రసరంజని 31వ వార్షికోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న నాటకోత్సవం విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం పాండవోద్యోగమ్ పద్యనాటకాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు గుమ్మడి గోపాలకృష్ణను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మధుసూదనాచారి కళాకారులను సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సాంస్కృతిక రంగ వికాసంలో రమణాచారి పాత్ర గొప్పదని పేర్కొన్నారు. నాటకమంటే చిన్నానాటి నుంచి చాలా ఇష్టమని తెలిపారు. చిన్నతనంలో సురభి నాటకాలను చూస్తూ పెరిగామని చెప్పారు. తెలంగాణ నాటకాన్ని విశ్వవ్యాప్తం చేయాల్సిన అవసరముందని అన్నారు. ఈ దశలో రసరంజని చేస్తున్న కృషి గొప్పదని అన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ.రమణాచారి, కేంద్ర సమాచార శాఖ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్, ఓలేటి పార్వతీశం, కామేశ్వరరావు తదితరులు కళాకారులను సత్కరించి అభినందించారు. అనంతరం పాండవోద్యోగమ్ పద్య నాటకాన్ని ప్రదర్శించారు. తిరుపతి వేంకట కవులు రచించిన ఈ నాటకానికి గుమ్మడి గోపాలకృష్ణ దర్శకత్వ నిర్వహణ చేశారు. చక్కటి పద్య పఠనంతో గుమ్మడి గోపాకృష్ణతో పాటు పలువురు కళాకారులు ఆకట్టుకున్నారు.



గోపాలకృష్ణను సత్కరిస్తున్న మధుసూదనాచారి, రమణాచారి తదితరులు

'టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి'

బర్కత్‌పుర, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): పెంచిన టెట్ పరీక్ష (తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) ఫీజు తగ్గించాలని బీసీ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. గతంలో రూ. 200 ఉన్న ఫీజు ప్రస్తుతం ప్రభుత్వం వెయ్యి రూపాయలకు పెంచిందని ఆరోపించారు. మంగళవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఫీజు పెంపు నిరుద్యోగులపై భారం మోపడమేనని మండిపడ్డారు. పెంచిన టెట్ ఫీజు తగ్గించకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.



గాయనీ గాయకులను సన్మానించిన అతిథులు, నిర్వాహకులు

ఆకట్టుకున్న సినీ సంగీత విభావరి

చిక్కడపల్లి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఎస్‌ఆర్ మ్యూజికల్స్ ఆధ్వర్యంలో డి. సైదారెడ్డి పర్యవేక్షణలో త్యాగరాయగానసభలో మంగళవారం నిర్వహించిన సినీ సంగీత విభావరి శ్రోతలను ఆకట్టుకుంది. గాయనీగాయకులు తెలుగు, హిందీ గీతాలను మధురంగా ఆలపించారు. కళాభిమానులు బి. రమణారెడ్డి, దాసురెడ్డి గాయనీగాయకులను సన్మానించారు. ఆడమ్స్ రవీంద్ర, దేవేందర్‌గౌడ్, శైలజ, అర్జున్, బాజీ, రుద్రారెడ్డి, మాలతి, కావ్యారెడ్డి, రాధారెడ్డి పాల్గొన్నారు.

నిరుపేద ఓసీల అభివృద్ధికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటుచేయాలి

బర్కత్‌పుర, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నిరుపేద ఓసీల అభివృద్ధికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి. కరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం బషీర్‌బాగ్‌లో ఓసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెడ్డి కార్పొరేషన్‌కు రెండువేల కోట్ల రూపాయల నిధులు కేటాయించి వెంటనే పాలక మండలిని నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను పూర్తిస్థాయిలో అమలుచేయాలని, సర్టిఫికెట్ల జారీలో నిబంధనలను సరళీకృతం చేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు ఈడబ్ల్యుఎస్ సర్టిఫికెట్లను జారీ చేసేందుకు నిరుపేద ఓసీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కర్ణాటక రాష్ట్రం తరహాలో ప్రతి మధ్య తరగతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కరుణాకర్‌రెడ్డి కోరారు. సమావేశంలో సంఘం నాయకులు నాగిరెరెడ్డి, డాక్టర్ ఎస్. కరుణాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, మాదవరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి

అసెంబ్లీ ఎన్నికలు ముగిసి నాలుగు నెలలు గడిచినా..
సిబ్బందికి అందని జీతభత్యాలు

రాంనగర్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికలు ముగిసి నాలుగు నెలలు గడిచినా ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహించిన వందమంది ఉద్యోగులకు ఇప్పటి వరకు జీతభత్యాలు చెల్లించలేదు. గ్రేటర్‌లో అన్ని సర్కిళ్లలో పనిచేసిన జీహెచ్‌ఎంసీ ఉద్యోగులకు గత ఏడాది డిసెంబర్‌లో ఎన్నికల కమిషన్ విడుదల చేసిన జీతభత్యాలు చెల్లించారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో ఉద్యోగులకు చెల్లించకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రతి నియోజకవర్గానికి బడ్జెట్ కేటాయించింది. ముషీరాబాద్ సర్కిల్‌లో సుమారు వందమంది సిబ్బంది గత ఏడాది అక్టోబర్ 11 నుంచి కౌంటింగ్ జరిగిన డిసెంబర్ 3వరకు విధులు నిర్వహించారు. అధికారులను అడిగితే బడ్జెట్ లేదంటున్నారని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి జీతభత్యాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఎంపీ ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరిస్తున్నారు.

'హైదరాబాద్'ను గెలిచి కేసీఆర్‌కు కానుకగా ఇస్తా

గోషామహల్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని గెలిచి మాజీ సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇస్తానని ఆ పార్టీ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆయన మాట్లాడారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి బీఆర్‌ఎస్ పార్టీ నుంచి హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇక్కడి నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించి కానుకగా ఇస్తానని అన్నారు. గత పదేళ్లుగా తన తండ్రి గడ్డం గంగాధర్ యాదవ్ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్నానని, పేద విద్యార్థులను గుర్తించి ఇంటర్, డిగ్రీ, పీజీ కోర్సులలో హైందవి కాలేజీలో చేర్పించి వారికి ఉచితంగా విద్యను అందిస్తున్నట్టు తెలిపారు. నగరంలో బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలతో తనకు మంచి సత్సంబంధాలు ఉన్నాయన్న ఆయన, త్వరలో హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల బీఆర్‌ఎస్ నాయకులు, ఉద్యమకారులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో ప్రత్యక్షంగా కలిసి ఎన్నికల ప్రచారానికి ప్రణాళికను రూపొందిస్తానని తెలిపారు.



కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్, పక్కన తలసాని, పద్మారావు తదితరులు

ఇద్దరు బిడ్డలతో తల్లి అదృశ్యం

బౌద్ధనగర్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): భర్తతో గొడవ పడిన భార్య తన ఇద్దరు బిడ్డలను తీసుకుని ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. చిలకలగూడ ఎస్సై సబిత తెలిపిన వివరాల ప్రకారం.. హోటల్‌లో పనిచేసే కె.నర్సింహకు నారాయణ్‌ఖేడ్ జిల్లా ముక్తర్ మండలం అందుగొండ గ్రామానికి చెందిన నందిని(28)తో 2006లో వివాహమైంది. వీరికి ఒక బాబు, ఇద్దరు ఆడపిల్లలున్నారు. నర్సింహ భార్య పిల్లలతో కలిసి వారాసిగూడ భూలక్ష్మి ఆలయం వెనుక ఇందిరానగర్‌కాలనీలో నివాసముంటున్నారు. భార్యభర్తలిద్దరూ రెండు నెలల నుంచీ ఇంట్లో తరచూ గొడవ పడుతున్నారు. ఇదే క్రమంలో ఈనెల 21 మధ్యాహ్నం ఇద్దరి మధ్య మళ్లీ గొడవ జరిగింది. అదే రోజు సాయంత్రం 4 గంటలకు నర్సింహ పనినిమిత్తం హోటల్‌కు వెళ్లాడు. కుమారుడు బద్రినాథ్ స్నేహితులను కలవటానికి వెళ్లాడు. రాత్రి 8 గంటల సమయంలో దుస్తులు సర్దుకుని నందిని తన ఇద్దరు పిల్లలు కె.అక్షయ(11), కె.సుజాత(08)ను తీసుకెళ్లింది. ఈ విషయాన్ని పక్కింటి వారు నర్సింహకు ఫోన్ చేసి తెలిపారు. భార్య నందిని, ఇద్దరు పిల్లల కోసం పలుచోట్ల వెతికినా.. ఆచూకీ లభించలేదు. ఈ మేరకు భర్త నర్సింహ సోమవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.



సుజాత (ఫైల్)



నందిని (ఫైల్)



అక్షయ(ఫైల్)

కేర్‌టేకర్ల పేరుతో మోసాలు

- దోమలగూడలో నెల రోజుల్లో రెండు ఘటనలు
- పోలీసు ప్రత్యేక బృందాల గాలింపు
- పట్టుబడని నిందితులు



కవాడిగూడ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): దోమలగూడలో మోసాలు చేసిన కేర్ టేకర్‌ల అరెస్ట్‌లో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. రెండు ఘటనలు జరిగినా ఇప్పటి వరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదు.

సేవ చేయడానికి వచ్చి..

గగన్‌మహల్ రాధామదన్ నివాస్‌లో మహేష్ కుమార్, స్నేహలత దేవి(61) కుమారుడు పవన్‌తో కలిసి నివసిస్తున్నారు. వీరు గోషామహల్‌లో ప్లైవుడ్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. అనారోగ్యంతో ఉన్న స్నేహలతదేవికి సేవలు చేయడానికి బిహార్‌కు చెందిన మహేష్‌ను రెండు నెలల క్రితం పనిలో పెట్టుకున్నారు. అప్పటి నుంచి నమ్మకంగా పనిచేసిన అతడు గత బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పథకం ప్రకారం స్నేహితుడితో కలిసి ఒంటరిగా ఉన్న స్నేహలతదేవి కాళ్లు, చేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి హత్య చేసి ఇంట్లో ఆల్మారాలో ఉన్న బంగారు అభరణాలు, నగదు, వస్త్రాలు అపహరించుకుపోయారు. మహేష్ తాను ధరించిన జీన్స్ ప్యాంట్, టీషర్టు, స్వెటర్, టోపీ వదిలేసి పారిపోయాడు. నిందితుల కోసం ఆరు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నా ఇప్పటి వరకు ఎవరినీ పట్టుకోలేదు.

మరో ఘటనలో..

దోమలగూడ గగన్‌మహల్ బాల సాయిబాబా మందిరం సమీపంలో నాగేంద్ర, కవిత దంపతులు నివసిస్తున్నారు. నాగేంద్ర పంజాగుట్టలో మెడికల్ షాపు నిర్వహిస్తుండగా, కవిత సంగారెడ్డిలో దంతవైద్యురాలిగా పనిచేస్తున్నారు. ఈమె తల్లిదండ్రులు వి. రాధాకృష్ణయ్య(70), ఆయన భార్య కమల (65) కవిత వద్ద నివసిస్తున్నారు. వీరి బాగోగులు చూడటానికి కుత్బుల్లాపూర్‌కు చెందిన లోకేశ్వర్‌రావు(27)ను ఏడాది క్రితం కేర్‌టేకర్‌గా నియమించారు. ఇద్దరూ వృద్ధులు కావడంతో అవసరం కోసం బ్యాంకు నుంచి డబ్బులు డ్రా చేసుకురమ్మని ఏటీఎం కార్డు, పాస్‌బుక్ అతడికి ఇచ్చారు. వృద్ధ దంపతులకు తెలియకుండా లోకేశ్వర్‌రావు జనవరి నుంచి ప్రతిరోజూ బ్యాంకు నుంచి డబ్బులు డ్రా చేస్తున్నాడు. ఫిబ్రవరి 5వ తేదీ వరకు డబ్బులు డ్రా చేసిన అతడు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా పారిపోయాడు. విషయం తెలుసుకున్న రాధాకృష్ణయ్య, కమల విషయం కుమార్తె కవిత, అల్లుడు నాగేంద్రకు చెప్పగా ఆరా తీశారు. వృద్ధుల ఖాతాలో ఉన్న రూ. 27 లక్షలు డ్రా చేసి పారిపోయినట్లు గుర్తించారు. దీంతో ఈనెల 14వ తేదీన దోమలగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిబ్రవరి 5వ తేదీ వరకు రూ. 18 లక్షలు డ్రా చేసి లోకేశ్వర్‌రావు పారిపోయినట్లు పోలీసులు విచారణలో గుర్తించినట్లు తెలిసింది. ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినా నిందితుడిని ఇప్పటి వరకు పట్టుకోకపోవడంతో స్థానికంగా ఆరోపణలు వస్తున్నాయి.

చోరీలకు పాల్పడుతున్న యువకుడి అరెస్ట్

తిరుమలగిరి మార్చి 24 (ఆంధ్రజ్యోతి): దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని తిరుమలగిరి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ విజయ్ తెలిపిన వివరాల ప్రకారం... పెద్ద కమెలకు చెందిన శివకుమార్(35) స్థానికంగా పెయింటర్‌గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 25న అదే ప్రాంతంలో ఉన్న ముస్లిం మహిళ నమాజ్‌కు వెళ్లగా, ఆ సమయంలో వారింట్లో దూరాడు. బీరువాలో ఉంచిన పది తులాల బంగారు ఆభరణాలను, 80 గ్రాముల వెండి ఆభరణాలను చోరీ చేశాడు. నమాజ్ నుంచి తిరిగొచ్చిన ఆమె ఇంట్లో కెళ్లి చూడగా బీరువా తెరిచి ఉంది. నగలు పరిశీలించగా కన్పించ లేదు. ఈ మేరకు వెంటనే పోలిసులకు ఫిర్యాదు చేసింది. శివకుమార్‌పై అనుమానం రావడంతో మంగళవారం అదుపులోకి తీసుకుని విచారణ చేయగా, అసలు విషయం బయట పడింది. బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకుని అతడ్ని రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.